పాడుచు మరియు దానికి సంబంధించిన విజ్ఞాన శాస్త్రమును అధ్యయనము చేయబోవుచున్నారు. మహిమపర్చబడిన క్రీస్తుతో సిలువ వేయబడిన క్రీస్తును వారు చూచెదరు. ఆయనకున్న సృష్టించగలిగే శక్తిని ఎన్నడూ మరచిపోలేరు. లెక్కించడానికి వీలుకానన్ని లోకాలను ఈ విశాలములో సృష్టించిన సృష్టికర్తను మరియు పరలోకమందున్న ఆయన మహిమను గూర్చి కెరూబులు గాన ప్రతిగానములతో మహిమపర్చుచుండగ పతనమైన మానవుని తన చెంతకు చేర్చుకొనుటకు తనను తాను తగ్గించుకొని పాపము వలన వచ్చు నేరమును, అవమానమును ఆయన భరించి కల్వరి యొక్క సిలువపై తన హృదయమును నలుగగొట్టుకొని పతనమైన లోకము యొక్క వేదనలను తుడిచి వేసెను. సర్వలోకములను సృష్టించిన సృష్టికర్త అందరి భవిష్యత్తులను నిర్ణయించి వేసెను. ఒక మధ్యవర్తిగ తన మహిమను ప్రక్కన పెట్టి అవమానమునకు గురైనను, మానవుని విమోచించుట కొరకు ఇవన్నియు ఆయన భరించెను. రక్షింపబడిన ప్రజలు వారి యొక్క విమోచకుని వైపు చూచుచుండగ తండ్రి యొక్క సింహాసనమును చూచినపుడు వధింపబడిన గొఱ్ఱెపిల్ల మనలను దేవుని యొద్దకు చేర్చుటకు తన సొంత రక్తమును చిందించెననియు, ఆయన మహిమపర్చబడుటకు యోగ్యుడని విమోచింపబడినవారు అత్యానందముతో గొప్ప పాటను పాడెదరు" –ఎలెన్ జి వైట్, మహా గొప్ప పోరాటము, పుటలు 651, 652.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పైన పేర్కొనబడిన ఎలెన్ జి వైట్ యొక్క వ్యాఖ్యానమును చదవండి. మనము దేవునిని ఎందుకంత గొప్పగా ప్రేమించవలసియున్నాము అనే విషయమును గూర్చి ఎట్లు అర్థము చేసుకొనగలము? ఈ సత్యము దేవునితో మనకున్న బాంధవ్యమునకు ఎందుకు పునాదిగా ఉండాలి?
2. ఏక కాలములో దేవునికి భయపడి మరియు ఆయనను ప్రేమించాలనే భావమును గూర్చి ఆలోచించండి. మనము ఈ రెండింటిని ఏవిధముగా చేయగలము? మరియు ఎందుకు చేయవలసియున్నాము?
3. మన జీవితములో అన్ని విషయాలు సక్రమముగా జరిగిపోతున్నపుడు దేవునిని ప్రేమించడమనునది అంత కష్టమైన విషయము కాదు. అయితే మన జీవితములోని కొన్ని విషయాలు మనము ఆశించినట్లు జరగనప్పుడు దేవుని ప్రేమించే విషయములో పరిస్థితి ఏమిటి? అటువంటి వ్యతిరేక పరిస్థితులలో దేవునిని మరింత ఎక్కువగా ప్రేమించవలసియున్నామా?

★★★

**5వ పాఠం** **అక్టోబరు 23-29**

# నీ పురములలో ఉన్న పరదేశి

**సబ్బాతు మధ్యాహ్నము** **అక్టోబరు 23**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మార్కు 12:29-31; ద్వితి 10:1-9; కీర్తన 146:5-10; మత్త 7:12; ద్వితి 27:19; యాకోబు 1:27-2:11.**

**కంఠతవచనం : "మీరు ఐగుప్తు దేశములో పరదేశులై యుంటిరి గనుక పరదేశిపై జాలి తలచుడి" (ద్వితి 10:19)**

"ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ ఏది (మార్కు 12:28) అని ఒక శాస్త్రి యేసును అడిగినట్లు గత వారం పాఠంలో చదువుకున్నాము. దేవుడు ఒక్కడే అని యేసు జవాబు చెప్పి "నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననుది ప్రధానమైన ఆజ్ఞ" అని వివరించెను (మార్కు 12:30). అటు తరువాత యేసు ఆ సంభాషణను కొనసాగిస్తూ ఆ శాస్త్రి అడగకుండానే రెండవ ఆజ్ఞను గూర్చి వివరించాడు. రెండవది. నీవు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెనునది రెండవ ఆజ్ఞ (మార్కు 12:31)

వీటికన్నా గొప్ప ఆజ్ఞ వేరొకటి లేదని దాని అర్థమా? యేసు దేవునిని ప్రేమించుట మరియు ఒకని పొరుగు వానిని ప్రేమించుట అనే ఈ రెండింటిని ఒక ఆజ్ఞగా చూపించి అదే ఆజ్ఞలన్నిటికన్నా గొప్పది అని చెప్పెను.

ఇక్కడ యేసు అంతకు పూర్వము యూదులు విననటువంటి ఏదో ఒక క్రొత్త ఆజ్ఞను గూర్చి మాట్లాడుటలేదు. అయితే దేవునిని ప్రేమించుట మరియు పొరుగు వానిని ప్రేమించుట అనే విషయము ఒక ఉన్నత భావముతో కూడుకున్నది కాబట్టి ఆయన దానిని ద్వితియోపదేశ కాండమునుండి ఎంచుకున్నాడు.

–అక్టోబరు 30, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **అక్టోబరు 24**

## మీ హృదయములకు సున్నతి చేసుకొనుడి

ద్వితియోపదేశ కాండము 9 అధ్యాయమునకు కొనసాగింపుగా 10వ అధ్యాయములో

దేవుడు ఇశ్రాయేలు జనాంగముతోను మరియు వారి తండ్రులతోను చేసిన నిబంధనను ధృవపర్చుకున్నాడు. ఒక విధముగా నిబంధనను ఎప్పటికప్పుడు పున: ప్రారంభించినట్లుగా దానిని గుర్తు చేస్తూ ఒక రకమైన చర్చ ద్వితియోపదేశ కాండమంతటిలో కొనసాగినది. కొన్ని దినములు మోషే ఇశ్రాయేలు ప్రజలను విడిచి వెళ్ళినపుడు వారు విగ్రహారాధనలో మునిగిపోయిన హోరేబు యొద్ద ఘోర పాపము చేసినప్పటికి ప్రభువు వారిని విడిచిపెట్టలేదు.

**ద్వితి 10:1-11 చదువుడి. దేవుడు తన ప్రజల యొక్క పాపాలను క్షమించి వారితోను మరియు వారి తండ్రులతో చేసుకొనిన నిబంధన వాగ్దానములను తిరిగి ధృవీకరిస్తూ వారిని విడిచి పెట్టలేదని ఈ వాక్యాల ద్వారా ఎట్లు అర్థం చేసుకొనగలము?**

మోషే తన చేతులలో ఉన్న పది ఆజ్ఞలు వ్రాయబడిన పలకలను పగుల గొట్టెను (ద్వితి 9:17) ఆ విధముగా చేయుట ద్వారా అక్కడ నిబంధనను ఆ ప్రజలు మీరినట్లు సూచనగా ఉన్నది. అక్కడ వారు చేసిన అసహ్యకరమైన నేరమును చూపించుట కొరకు మోషే ఆ పలకలను విసిరి కొట్టుట వలన పగిలిపోయినవి. వారు దేవునితో చేసుకొనిన నిబంధనను మీరినట్లు ఆ సంఘటన చూపిస్తున్నది. ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 320.

మొదటి పలకల వంటివి మరల రెండు నూతన పలకలను తయారు చేసి వాటి మీద పది ఆజ్ఞలు వ్రాయమని దేవుడు మోషేకు చెప్పెను. దేవుడు ఆ విధముగా చేయుట ద్వారా తన ప్రజలను ఆయన క్షమించియున్నాడనే విషయము బయలుపర్చబడుచున్నది.

**ద్వితి 10:14-16 చదువుడి. దేవుడు వారితో ఏమి చెప్పుచున్నాడు? ఇక్కడ దేవుడు చెప్పిన ఆకారముల యొక్క భావమేమి?**

ఇక్కడ కొన్ని ఆచారముల యొక్క కలయిక కనిపిస్తుంది. గోప్యాంగ చర్మము, హృదయము, మెడ. అయితే ఇక్కడ సున్నతి చేసుకొనుట అనునది నిబంధన చేసుకొనబడెను అనుటకు గురుతుగా ఉన్నది. అయితే అది బాహ్యముగా కనిపించే గురుతైయున్నది. దేవుడు వారి హృదయములు, వారి మనస్సులు, వారి అనురాగములు, వారి ప్రేమ కోరుకొనుచున్నాడు. వారి యొద్ద కనిపించిన కఠిన స్వభావమును బట్టి వారు ప్రభువుకు విధేయత చూపించుటకు ఇష్టపడని జనాంగమని అర్థమగుచున్నది. అందును బట్టి వారిని పూర్ణ హృదయముతోను, పూర్ణ ఆత్మతోను ప్రభువుని సేవించమనియు వారు అటు అన్యదేవతలకును, ఇటు సత్యదేవునికిని విధేయులుగా జీవించకూడదని వారిని హెచ్చరించడం జరిగింది.

ప్రభువు నీ పాపములను క్షమించిన సమయములను గూర్చి ఆలోచించుడి. దీని ద్వారా ఆయన కృపను గురించి నీవు నేర్చుకొనే పాఠములు ఏమిటి?

సోమవారం అక్టోబరు 25

**పరదేశిని ప్రేమించుడి**

మోషే ప్రజలైన ఇశ్రాయేలీయులకు హితబోధ చేయుచు మధ్యలో ఈ విధముగా ప్రకటించాడు. "చూడుము, ఆకాశము, మహాకాశము, భూమియు అందున్నదంతయు నీ దేవుడైన యెహోవావే" (ద్వితి 10:14) దేవుని యొక్క అధికారమును గూర్చి ఎంత చక్కగా వివరించెను. ఇదే అభిప్రాయము. బైబిలులోని ఇతర భాగములలో కూడా కన్పిస్తుంది.

"భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవాయే" (కీర్తన 24:1)

**ద్వితి 10:17-19 చదువుడి. ఇక్కడ కూడా ప్రభువైన దేవుని గూర్చి మోషే ఏమని ప్రకటించెను? ఆ ప్రకటనను బట్టి తన ప్రజల నుండి ఏమి కావాలని దేవుడు కోరుచున్నాడు?**

యావెహ్ (యెహోవా) ఆకాశమునకు మరియు భూమికి సర్వాధికారి మాత్రమే గాక ఆయన పరమ దేవుడును మరియు పరమ ప్రభువునైయున్నాడు. (ద్వితి 10:17) దీనిని బట్టి ఇతర దేవుళ్ళు కూడా ఉన్నారని దాని భావము కాదు. లేక విగ్రహారాధికులు పూజించుచున్న ఇతర దేవుళ్ళు నిజమైన దేవుళ్ళని అర్థము కాదు. యెహోవా దేవుడే ఏకైక దేవుడని వివరించుటకు ఈ వాక్యములు సహాయపడతాయి. 'ఇదిగో నేను నేనే దేవుడను. నేను తప్ప వేరొక దేవుడు లేడు" (ద్వితి 32:39). ఈ వాక్యమును బట్టి ఆకాశమునందు గాని లేక భూమియందే గాని యెహోవా దేవుని వంటి వేరొక దేవుడు లేడని దాని అర్థమైయున్నది. యెహోవా దేవుడు (యావెహ్) మన దేవుడైయున్నాడు. మరియు మనము ఆయన ప్రజలమై యున్నాము. మనమాయనకు విధేయత చూపించాలి.

ఇక్కడ యావెహ్‌కును మరియు ఇతర దేవతలకును మధ్య ఉన్న తేడాను చూపించడమైనది. "సమస్తమును ఆయనయందు సృజింపబడెను" (కొలస్స 1:16,17). అదే సమయములో ఆయన తండ్రులు లేని పిల్లలను, విధవరాండ్రను పరదేశిని సంరక్షించి

కాపాడును. ఆయన భౌతిక అవసరములను తీర్చువాడు, చివరికి ఆయన ఒక చిన్న పిచ్చుక విషయములో కూడా జాగ్రత్త తీసుకుంటాడు. "అయినను మీ తండ్రి (దేవుడు) సెలవు లేక వాటిలో ఒకటైనను (పిచ్చుక) నేలను పడదు, (మత్తయి 10:29) సమాజములో అణగారిన వర్గము యెడల ఆయన దయచూపించువాడు, మిమ్మును నేను ఏర్పరచుకొంటిని. మీరు నాకు ప్రత్యేక జనాంగమైయున్నారు. నేను మిమ్ములను ప్రేమించుచున్నాను, మిమ్ములను మాత్రమే కాదు. నేను ఇతరులను కూడా ప్రేమించుచున్నాను. ముఖ్యముగా మీలో ఉన్న నిస్సహాయులను అవసరతలో ఉన్న వారిని ప్రేమించుచున్నాను. నేను వారిని ఏవిధముగా ప్రేమించుచున్నానో అదే రీతిగా మీరును ఇతరులను ప్రేమించవలెను. మీరు నాతో చేసిన నిబంధన విధులలో ఇది ఒక ప్రధానమైన విషయము మరియు ప్రాముఖ్యమైన విషయము అని ప్రభువు మనతో మాట్లాడుచున్నాడు.

**కీర్తన 146:5-10 చదువుడి. ఇక్కడ దేవుడు ఏ విషయాలను గూర్చి మాట్లాడుచున్నాడు? క్రైస్తవులుగా నేడు దాని ద్వారా వచ్చే పాఠమేమిటి?**

మంగళవారం అక్టోబరు 26

## మీరు ఐగుప్తులో పరదేశులైయుంటిరి

"మీరు ఐగుప్తు దేశములో పరదేశులై యుంటిరి గనుక పరదేశిని జాలి తలచుడి" (ద్వితి 10:19). పురాతన ఇశ్రాయేలుకు ఇక్కడ వచ్చుచున్న వర్తమానమేమిటి? మనకు కూడా ఈ వాక్యమును బట్టి వచ్చే వర్తమానమేమిటి?

కొన్ని శతాబ్దముల పూర్వమే యెహోవా దేవుడు అబ్రహాముతో ఈ విధముగా చెప్పెను. "నీ సంతతివారు తమది కాని పరదేశమందు నివసించి ఆ దేశపు వారికి దాసులుగా నుందురు" (ఆది 15:13). అదే క్రమములో ఆది 17:8; అపొ.కా.13:17 కూడా చూడుడి. నిర్గమ కాండము ఆరంభ అధ్యాయములలో ఇశ్రాయేలీయుల యొక్క విమోచనమును గూర్చి (నిర్గమ 15:13). మరియు రక్షణను గూర్చి (నిర్గమ 14:13) ఆసక్తికర విషయములు వివరించబడినవి. క్రీస్తు యేసునందు లభించే విమోచన మరియు రక్షణకు సాదృశ్యముగా ఐగుప్తు దేశములో ఇశ్రాయేలీయులకు విమోచన మరియు

రక్షణ లభించెను. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో పరదేశులవలె ఏవిధముగా జీవించారో వారు జ్ఞాపకముంచుకోవాలనియు వారు ఒకప్పుడు పరదేశులుగా ఉన్నట్లుగానే వారును ఇతర పరదేశులను ప్రేమించి వారి యెడల జాలి చూపించాలని దేవుడు వారికి ఆజ్ఞాపించెను.

అదే విధముగా ఒకప్పుడు మనము సమాజములో ఏ స్థితిలో ఉన్నామో అనగా వెలివేయబడినవారి గాను చివరికి బానిసలుగా కూడా జీవించిన సందర్భాలను జ్ఞాపకముంచుకొని అటువంటి పరిస్థితులలో దేవుడు ఏవిధముగా మనలను ప్రేమించి సంరక్షించెనో అదే రీతిలో మనము కూడా నేడు అటువంటి స్థితిలో ఉన్న ఇతరులను ప్రేమించబద్ధులమై యున్నాము. ఇశ్రాయేలీయులు దేవుని చేత ఏర్పరచుకొనిన జనాంగముగాను, యాజకరూపమైన రాజ్యముగాను (నిర్గమ 19:6) పరిగణింపబడిరి. వారిలో కొన్ని తేడాలున్నప్పటికి మానవ హక్కుల విషయానికి వచ్చేసరికి వారు పరదేశులుగా ఉన్నప్పుడు దేవుడు ఏవిధముగా కాపాడియున్నాడో, ఇప్పుడు వారి మధ్యనున్న పరదేశులను, విధవరాండ్రను, అనాధులను, అవసరతలో ఉన్న వారిని కాపాడవలసియున్నదనియు వారి కొరకు ఏమైతే కోరుకున్నారో ఆవిధముగానే వారు ఇతరుల యెడల కూడా నెరవేర్చవలసియున్నారు.

**మత్తయి 7:12 చదువుడి. ఈ వాక్యము ద్వారా పురాతన ఇశ్రాయేలు మధ్యన ఉన్న బలహీనులను సంరక్షించాలనే విషయాన్ని ప్రభువు వారికి ఏవిధముగా గుర్తు చేస్తున్నాడు?**

పురాతన ప్రపంచములో వెలివేయబడినవారిని కొన్ని సందర్భాలలో జంతువులకన్నా హీనంగా చూసేవారు. ఆ విషయములో ఇశ్రాయేలు వేరుగా ఉండాలనియు, వారు లోకమునకు వెలుగుగా ఉండాలనియు, అభాగ్యులను ఏవిధముగా సంరక్షిస్తారో దానిని బట్టి వారు అనుసరించుచున్న మత విశ్వాసము కూడా బయలుపడుతుందనియు, చివరికి వారు సేవించుచున్న దేవుని యెడల వారికున్న ప్రేమ, విశ్వాసము వెలుగులోనికి వస్తుందని ఈ వాక్యము ద్వారా తెలుసుకొనగలము.

బుధవారం	అక్టోబరు 27

## న్యాయమును బట్టి తీర్పు తీర్చవలెను

విశ్వాసులందరు దేవుని యొక్క స్వభావమును ప్రతిబింబింపచేయుటకు

పిలువబడిరి. పౌలు ఈ విధముగా వ్రాసాడు. “నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందునేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుచున్నది” (గలతి 4:19). మన మందరము ఆదియందు “దేవుని స్వరూపమందు సృజింపబడితిమి” (ఆది 1:27). ఆ స్వరూపము తరువాత పాపము వలన తుడిచి వేయబడినది. మోషే దేవుని యొక్క మహిమా ప్రబావములను గూర్చి మాట్లాడుతూ, ఆయన ఎటువంటి ప్రతిఫలము మానవుల యొద్ద నుండి ఆశింపకయే వారిని ప్రేమించి ఆపదలో ఉన్న వారిని, బలహీనులను, సమాజములో వెలివేయబడిన వారిని ఎంతగానో ఆదరించి సంరక్షించాడు. దేవుడా విధముగా చేసియున్నాడు కాబట్టి మనము కూడా తోటి మానవుల యెడల అట్లే ప్రవర్తించవలసియున్నాము.

**ద్వితియోపదేశకాండములో నుండి ఈ క్రింది వాక్యములు చదువుడి. ఈ వాక్యములన్నింటిలో సమానముగా ఉన్న ప్రధానాంశము ఏమిటి?**

ద్వితి 1:16 ..............................................................................

ద్వితి 16:19 ............................................................................

ద్వితి 24:17 ............................................................................

ద్వితి 27:19 ............................................................................

మానవులు నిర్వహించే ప్రజా న్యాయ స్థానములలో సర్వసాధారణముగా పేదవారికి, బలహీనవర్గాలకు, సమాజములో వెలివేయబడిన వారికి సరియైన న్యాయము జరగదనియు అదే సమయములో ధనికులకు, పలుకుబడి కలిగిన వారికి వారు ఆశించిన విధముగా ధర్మము వారి పక్షమున పనిచేయుననే విమర్శ చాలా బలముగా ఉన్నది. అది ఏ దేశమైనను, ఏ కాలములోనైనా, న్యాయసూత్రాలు ఎంత బలముగా ఉన్నా ఇదే ధోరణి కొనసాగుతుందని ప్రజల అభిప్రాయము.

అట్టి వాతావరణమును స్వయంగా చూచిన ప్రభువైన దేవుడు కూడా పక్షపాత ధోరణిని ఖండిస్తూ, ఆవిధముగా ఇశ్రాయేలులో జరగకూడదని హెచ్చరించెను. దేవుని బిడ్డలు ఈ లోకానికి వెలుగైయుండి ధర్మవిధులను పాటించేవారుగా ఉండాలని చట్టము క్రింద అందరూ సమానులే మరియు సమ న్యాయము పురాతన ఇశ్రాయేలులోను, నేటి మన సమాజములో దేవుని బిడ్డలముగా ధర్మమును అనుసరించాలని దేవుని ఉద్దేశమైయున్నది.

ఈ విషయములో దేవుని ప్రజలు న్యాయవిధానము పరిధిని దాటుకొని వారు సేవించుచున్న నిజ దేవుని యొక్క స్వభావము ప్రపంచమునకు తెలిసే విధముగా వారిని గూర్చి ఈ విధముగా చెప్పియున్నాడు. మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడైన యెహోవానగు నేను పరిశుద్ధుడనైయున్నాను (లేవి 19:2). నిజమే దేవుని ప్రజలకు నిజ దేవుడెవరో తెలుసు. ఆయనను ఏవిధముగా పూజించాలో తెలుసు. ఆయన చెంతకు సరియైన సమర్పణ కానుకలను తీసుకురావడం తెలుసు. ఇన్ని తెలిసినా వారు బలహీనులను, పేద వారిని, పరదేశుల యెడల అన్యాయముగా ప్రవర్తించినచో ఏమి ప్రయోజనము? అట్టి వారి చేత దేవుని నామము ఘనపర్చబడుటలేదు గదా? మతాచారములను జాగ్రత్తగా గైకొనుట కాదు గాని, న్యాయముగా ప్రవర్తించుట దేవుని దృష్టిలో ఆశించదగిన విషయము.

**ఆమోసు 4:1; 5:11; యెషయ 14:15; 10:1,2; యిర్మియా 2:34 చదువుడి.**

**ఇశ్రాయేలీయులను ప్రభువైన దేవుడు హెచ్చరించిన వారిని గూర్చి ప్రవక్తలు ఏమి చెప్పియున్నారు? ఈ వాక్యములు నేడు మనకేమి బోధిస్తున్నాయి?**

గురువారం అక్టోబరు 28

## దేవుని యెదుట స్వచ్ఛమైన మతము

**ద్వితి 24:10-15 చదువుడి. మన వశమున వున్న వారిని ఏవిధముగా ఆదరించాలనే విషయములో ఇక్కడ ఇవ్వబడిన ప్రధానమైన సూత్రములు ఏమిటి?**

మానవునికి ఇవ్వవలసిన సాధారణ గౌరవము విషయమై ప్రభువైన దేవుడు చూపించిన ఆలోచన విధానమును ఇక్కడ చూస్తున్నాము. అవును మీలో ఎవరైన ఒకడు మీకు బాకీ పడియున్నపుడు, దానిని వసూలు చేసుకొనవలసిన సమయము వచ్చినపుడు అతని యెడల మర్యాదగా ప్రవర్తించాలి. అదే సమయములో అతని ఆత్మగౌరవమును కించపర్చకుండా కాపాడవలెను. మీకు అప్పగించవలసిన వస్తువు ఏదైనా ఉన్న యెడల అతడు దానిని ఇంటి వెలుపలకు తీసుకొని వచ్చి మీకు అందించే వరకు మీరు దానిని తీసుకొనుటకు అతని ఇంటిలోనికి వెళ్ళకూడదు. ఎవరైనా ఒకరు పేదరికములో జీవిస్తున్నపుడు, అతని అంగిని నీకు కుదువ పెట్టినపుడు అతడు చలితో

బాధపడకుండునట్లు చీకటి పడకముందే ఆ వస్తువును తిరిగి అతనికి అప్పగించవలెను (ద్వితి 24:2,15). మిగిలిన వాక్యములలో ఎవరైనా ఒక పురుషుడు గాని లేక స్త్రీ గాని మీకు పనిచేసిన యెడల వారు పేదవారైనందున ఏ రోజు కూలి ఆ రోజునే తీసుకొనుటకు వేచియుంటారు. అటువంటి వారిని నీ అధికారముతో అణచివేయకూడదు. ఆ విధముగా చేయుట పాపము, ఆ చర్య దేవుని గాయపర్చును. ఇశ్రాయేలీయులు దేవునికి సాక్షులైయున్నందున, వారు పరిశుద్ధముగా నడచుకొనవలసిన వారు కాబట్టి బడుగు, బలహీన వర్గము వారిని అణచి వేయకూడదు. అది దేవునినికి విరోధముగా పాపము చేసినట్లు పరిగణింపబడును.

**యాకోబు 1:27-2:11 వరకు చదువుడి. ప్రభువైన దేవుడు ద్వితి యోపదేశకాండములో ఇశ్రాయేలు ప్రజలకు చెప్పిన విషయాలు ఇక్కడ ఏవిధముగా చూపించుటకు పేదలను అగౌరవముగా చూచిన యెడల అది ఏవిధముగా పది ఆజ్ఞలను మీరినట్లవుతుందని యాకోబు ఈ వాక్యాలలో ఏమి చెప్పుచున్నాడు?**

పది ఆజ్ఞలలో పేదలకును మరియు ధనికులకు మధ్య పక్షపాతముతో వ్యవహరించకూడదని ఎక్కడ చెప్పకపోయినను అక్షరానుసారముగా ఆజ్ఞలను గైకొనుచు అదే సమయములో పేదల యెడల అన్యాయముగా ప్రవర్తించుచున్న యెడల అది ఆజ్ఞలను మీరుటతో సమానమని ఇక్కడ అర్థమగుచున్నది. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుట అని ఆజ్ఞ చెప్పుచున్నది. కాబట్టి ఆవిధముగా చేయుట ద్వారా దేవుని యొక్క చట్టమును ఉన్నతమైన ప్రమాణాలతో గైకొనుచున్నట్లు పరిగణింపబడును. ఇదే విషయాన్ని ఇశ్రాయేలీయులకు మోషే చెప్పి బోధించియున్నాడు. యాకోబు కాలములోను అనుసరించారు. నేడు అది నేటికాలపు సత్యముగా ఉందని వాక్యము సెలవిచ్చుచున్నది.

**సెవెంతు డే ఎడ్వంటిస్టు సభ్యులముగా ఆజ్ఞలను గైకొనడం ప్రాముఖ్యమైన విషయముగా పరిగణిస్తాము గనుక యాకోబు మరియు ద్వితియోపదేశ కాండములో చెప్పబడిన మాటలను ఏవిధముగా తీసుకొనవలసి యున్నాము?**

శుక్రవారం అక్టోబరు 29

## అదనపు అధ్యయనము

రాజైన దావీదు మరియు రాజైన సొలోమోను పరిపాలన చేయుచున్న మంచి సమయాలలో ఇశ్రాయేలు దేశము దేవునిచేత ఎంతగానో ఆశీర్వదింపబడినను,

నిస్సహాయులను, పేద వారిని సమాజములో వెలివేయబడిన వారిని ఎంతగానో హింసించి బాధలు పెట్టారు.

"..............................చదువుడి..............................ఆమోసు 5,11,12

"..............................చదువుడి..............................యెషయ 3:14

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో పరదేశులుగా జీవించారనే విషయాన్ని వారు జ్ఞాపకముంచుకొనవలసియున్నారు. వారు పరదేశులుగా జీవించారు కాబట్టి వారిని ఐగుప్తు దేశస్తులు ఏవిధముగా చూడాలని కోరుకున్నారో అదే రీతిని ఇశ్రాయేలీయులు కూడా ఇతర పరదేశులును, వెలివేయబడిన వారిని, బడుగు బలహీన వర్గాలను ఎందుకు సంరక్షించవలసియున్నారు?

2. మనము నిజమైన దినముననే దేవుని ఆరాధించవచ్చును. మరణమును గూర్చిన సత్యమును అర్థము చేసుకొని యుండవచ్చును. మృగము యొక్క ముద్ర అంటే ఏమిటో గుర్తించి యుండవచ్చును. ఇంతవరకు అన్ని బాగున్నాయి. అయితే ఇతరులను ముఖ్యముగా పేదవారిని, బలహీనులను మనము అణగద్రొక్కి హింసించిన యెడల లేక వారి యెడల న్యాయము జరగకపోయిన యెడల ఏమి ప్రయోజనము? అటువంటి పరిస్థితులలో మన బాధ్యత ఏమైయున్నది? మరియు మన నుండి ప్రభువు ఏమి కోరుచున్నాడు?

3. "మానవ హక్కులు" అనగా మనకేమి అర్థమయింది? వాటిని కాపాడుటకు మన విశ్వాసము ఏవిధముగా మనకు సహాయపడుతుంది?

✤✤✤